క్లుప్తంగా

ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం: ఈనెల 11వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించనున్న సీపీఐ ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జీసీసీ గోదాం వద్ద ప్రజాగర్జన పోస్టర్, కరపత్రాలను కార్మికులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ కూడా ఉండే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాసర్, సారయ్య, ఏఐటీయూసీ నాయకులు భిక్షపతి, కొముురయ్య, రాములు, కుమారస్వామి, రమేష్, శ్రీధర్, బాబు, రవి, ఎల్లయ్య, సుధాకర్, కృష్ణ, రాజు, సురేష్ పాల్గొన్నారు.

చేయూత



వెంకటాపురం(ఎం): మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన మడికొండ రమేష్ ఇల్లు ఇటీవల విద్యుదాఘాతంతో దగ్ధం అయ్యింది. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు.

పరామర్శ

ఏటూరునాగారం : మండలంలోని కొండాయి ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా మంగళవారం జరిగిన దహన సంస్కారాలకు ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, బీఆర్ఎస్ నాయకులు హాజరై అంతిమయాత్రంలో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని జగదీష్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వలియాబీ, ఎంపీపీ విజయ, మల్లారెడ్డి, స్వప్న, ఖాజాపాషా, శ్రీనివాస్, రాంబాబు, బోజారావు, రమేష్, రాంబాబులు ఉన్నారు.

ములుగు రూరల్ : మండలంలోని జీవింత రావుపల్లి గ్రామానికి చెందిన కొండబోయిన సదయ్య మృతిచెందగా ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సదయ్య మృతదేహానికి పూలమాల వేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, సర్పంచ్ రత్నం భద్రయ్య, దేవ్‌సింగ్, పాల్గొన్నారు.

చెరువుల ఎంపిక



వాజేడు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు నిర్వహించే ఊరూరా చెరువుల పండుగకు మండలంలోని 5 చెరువులను ఎంపిక చేసినట్లు ఇరిగేషన్ డీఈలు తాటి నాగేశ్వరరావు, గోపాలకృష్ణలు వెల్లడించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో మొత్తం 12 చెరువులను గుర్తించామని, అందులో 5 చెరువులను ఎంపిక చేసినట్లు తెలిపారు. పెద్దగొళ్లగూడెం టేకు చెరువు, టేకులగూడెం ఎద్దుముక్కు చెరువు, దూలాపురం వీర్రాజుకుంట, ప్రగళ్లపల్లి మైసమ్మకుంట, చెరుకూరులో గల ఒక చెరువును ఎంపిక చేశామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనకు తరలిరావాలి

ఎస్ఎస్ తాడ్వాయి: జిల్లా కేంద్రంలో నేడు (బుధవారం) బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటనకు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా తరలిరావాలని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో జనసమీకరణపై మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు మండలం నుంచి సుమారు వెయ్యి మందిని తరలించాలన్నారు. పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, సర్పంచ్‌ల ఎస్టీ ఫోరం మండల అధ్యక్షురాలు అరుణ, సర్పంచ్ నాగేశ్వర్‌రావు, మేడారం జాతీయ మాజీ చైర్మన్ నర్సయ్య, తాడ్వాయి ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, కోఆప్షన్ సభ్యుడు దిల్వర్‌ఖాన్, నాయకులు గోపాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, నర్సయ్య, సలేందర్, నాగమ్మ, స్వరూప, సయ్యద్ హుస్సేన్, శేషగిరి, నర్సింగరావు, పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి

● ఎమ్మెల్యే ధనసరి సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధనసరి సీతక్క తదితరులు

ములుగు: ప్రజా ఉద్యమాలతో ములుగు జిల్లా ఏర్పాటు అయ్యిందని, జిల్లాలోని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికే ఉంటుందని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో సీతక్క మాట్లాడారు. నేడు (బుధవారం) ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తలాపున గోదావరి నది ప్రవహిస్తున్నా తాగడానికి చుక్క నీరు అందించకపోవడం బాధాకరం అన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, రామప్ప నుంచి లక్నవరం వరకు గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి చేసి సాగు నీరు అందించాలన్నారు. పోడు భూముల సాగుదారులకు హక్కు పత్రాలు అందిస్తామని సర్వేలు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ హక్కు పత్రాలు అందించలేదని గుర్తు చేశారు. మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ములుగు జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా మంత్రి కేటీఆర్ పర్యటన ఉంటుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, రాధా క్రిష్ణ, చాంద్ పాషా, భరత్, అశోక్ గౌడ్, రవి యాదవ్, తిరుపతి, శ్రీకాంత్‌రెడ్డి, కుమార్‌గౌడ్, జక్కుల రేవంత్ యాదవ్, శ్యామ్, రాము, శ్రీను, పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే..

ఏటూరునాగారం: మండలంలోని కొండాయి ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా బాధిత కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం పరామర్శించారు. ధనలక్ష్మి మృతి బాధాకరమన్నారు. ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. సీతక్క వెంట కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం మండలాల అధ్యక్షులు అప్సర్ పాషా, చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా నాయకులు దేవేందర్, శ్రీను, రమేష్, సాంబశివరావు, సమ్మయ్య పాల్గొన్నారు.

సంద బాబును కోల్పోవడం బాధాకరం

వెంకటాపురం(ఎం) : మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రచయిత సంద బాబును కోల్పోవడం బాధాకరమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఈ మేరకు మంగళవారం సంద బాబు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన శనిగరపు శంకర్ అనారోగ్యంతో బాధపడుతుండగా సీతక్క పరామర్శించారు. మడికొండ రమేష్ ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో దగ్ధం కాగా అతని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బండి శ్రీనివాస్, కుమార్, వీరేష్, సారంగం, వెంకటస్వామి, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

చెరువుల పండుగను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

వెంకటాపురం(కె): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు నిర్వహించే చెరువుల పండుగను విజయవంతం చేయాలని ఎంపీడీఓ అడ్డూరి బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం చెరువుల పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల ప్రాముఖ్యతను తెలిపే విధంగా కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ చెరుకూరి సతీష కుమార్, తహసీల్దార్ అంటి నాగరాజు, సర్పంచ్‌లు పూజారి ఆదిలక్ష్మీ, గంగా, సత్యవతి, సమ్మయ్య, ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

మహాముత్తారం: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని పెదగపల్లి, ప్రేమ్‌నగర్, అంజనేయపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమ్యబాయి, మహిళ సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు జాటోత్ చరణ్‌బాయి, రజితబాయి, అజ్మీరా విజయబాయి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని భూపాలపల్లి మండల రేషన్ డీలర్ల వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తహశీల్దార్ ఇక్బాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తొమ్మిదేళ్లుగా ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేదన్నారు. ఈనెల1వతేదీ వరకు సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీచ్చిందని, అయినా ఫలితం లేదన్నారు. దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గజ్జి సమ్మయ్య, కవిత, లక్ష్మయ్య, నర్సయ్య, మంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రామప్ప అభివృద్ధికి నిధులు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జవహర్‌లాల్

వెంకటాపురం(ఎం): యునెస్కో గుర్తింపు సాధించిన రామప్పలో రాష్ట్ర మంత్రులు పర్యటనలు చేయడమే కాని నిధులు కేటాయించడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ విమర్శించారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో మంగళవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమిలేదన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్మును వృథా చేస్తున్నారని విమర్శించారు. నేడు రామప్ప పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్ సరస్సుకట్ట అభివృద్ధితో పాటు సరస్సులోని ఐలాండ్‌లో ధ్యాన కేంద్రాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రామప్ప అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాలేని మంత్రులు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కారుపోతుల యాదగిరి, నాగయ్య, సంతోష్, సుమన్‌రావు, ధరంసింగ్, శ్రీధర్, సోనాసింగ్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లను అరికట్టాలి



రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న నాయకులు

ములుగు రూరల్: ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుల నుంచి లారీ యజమానులు అక్రమ వసుళ్లకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు రామస్వామి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో రైతులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ.. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుల నుంచి 40 కేజీల బస్తాకు రూ. 10 వసూళ్లు చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులు పండించిన ధాన్యంలో మిల్లర్లు కోతలు విధిస్తుంటే లారీ యజమానులు అక్రమ వసూళ్లకు దిగుతున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటేశ్వర్‌రావు, శ్రీశైలం, లెనిన్, నర్సయ్య తదితరు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో బీఆర్ఎస్



మాట్లాడుతున్న సీతారాం నాయక్

ములుగు రూరల్ : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారామ్‌నాయక్ అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్ట పోయారని గుర్తుచేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు రైతులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కల్లాల్లో కాంటాలు పెట్టి రోజులు గుస్తున్నా ధాన్యం తరలింపులో జాప్యం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, కన్నయ్య, శ్రీకాంత్, సారయ్య, నాగేందర్‌రావు, పూర్ణ, వెంకటక్రిష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనల మేరకు విత్తనాలు విక్రయించాలి



సమావేశంలో డీలర్లతో మాట్లాడుతున్న అధికారులు

కాటారం : విత్తన డీలర్లు నిబంధనల మేరకు విక్రయాలు చేపట్టాలని మహదేవపూర్ సహాయ వ్యవసాయ సంచాలకుడు ఆర్.కె.శ్రీనివాసరాజు తెలిపారు. కాటారం మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రతీ డీలర్ స్టాక్ రిజిస్టర్, బిల్లుబుక్‌ల నిర్వహణ సరిగా చేపట్టాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా రశీదు ఇవ్వాలన్నారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఏవో గిరి రామకృష్ణ, ఏఈవో సరిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఎస్ఎస్ తాడ్వాయిలో..



బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

ఎస్ఎస్ తాడ్వాయి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని గిరిజన ఆశ్రమ బాలికల ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందించారు. ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా, సౌకర్యాలు లభిస్తున్నాయని, అనుభవజ్ఞులైన టీచర్‌లతో బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పీడీ గడ్డం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య..

కన్నాయిగూడెం: ప్రైవేటు పాఠశాలల్లో కంటే సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని బుట్టాయిగూడెం ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహారావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని బుట్టాయిగూడెం, చింతగూడెం, గుర్రేవుల ముప్పనపల్లి, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బాడిబాట కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నీలిమ, ముప్పనపల్లి హెచ్ఎం మల్లయ్య, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృత్యువాత



విద్యుదాఘాతంతో మృత్యువాత పడిన గేదెలు

భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృత్యువాత పడిన ఘటన మంగళవారం మండలంలోని వజినపల్లిలో జరిగింది. గ్రామస్తులు, బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి సదానందం, ఎర్ర ఎల్లయ్యకు చెందిన గేదెలు మేతకు వెళ్లాయి. ఈ క్రమంలో పెద్ద ఒర్రె వద్ద విద్యుత్ మోటార్‌కు ఉన్న సర్వీస్‌కు తగిలి మృత్యువాత పడింది. వీటి విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

సమర్థవంతంగా పనిచేయాలి

● జీసీసీ జనరల్ మేనేజర్ సీతారాంనాయక్



మాట్లాడుతున్న సీతారాంనాయక్

ఏటూరునాగారం : జీసీసీ పరిధిలోని అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని టీఎస్ జీసీసీ జనరల్ మేనేజర్ సీతారాంనాయక్ అన్నారు. మండలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జీసీసీ మేనేజర్లు, సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. హాస్టళ్లకు సరుకుల సరఫరా, పెట్రోల్ బంక్‌ల నిర్వహణ, డీఆర్ సేల్స్ డిపోలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. హాస్టళ్లు పునఃప్రారంభం అవగానే వార్డెన్‌తో బాకీల రీకలెక్షన్ చేసుకోవాలన్నారు. తగిన బిల్లుల అకౌంటింగ్ చేపట్టాలని సూచించారు. అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసి గిరిజనులకు ఆదాయం వచ్చే విధంగా చూడాలన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్లకు తగిన సహకారం అందించి వారి ఉత్పత్తుల మార్కెటింగ్‌లో తోడ్పాటు అందించాలన్నారు. మహిళా గ్రూప్‌లు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా మేనేజర్లు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్లు సమ్మయ్య, సంతోష్, దేవ్, శ్రీనివాస్, హరిలాల్ పాల్గొన్నారు.

సబ్బుల తయారీలో ముందుండాలి

మండలంలోని శివాపురంలో సబ్బుల కర్మాగారాన్ని జీసీసీ జీఎం సీతారాంనాయక్ మంగళవారం సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలకు సబ్బులు తయారు చేసేందుకు సిద్ధం కావాలన్నారు. ప్రస్తుతం 26వేల సబ్బులు సిద్ధమై ఉన్నాయని పరిశ్రమ అధ్యక్షురాలు సౌజన్య జీఎంకు తెలిపారు. మరో నాలుగు లక్షల సబ్బుల వరకు తయారు చేయాలని జీఎం సూచించారు. అందుకు కావాల్సిన ముడిసరుకు కొనుగోలుకు రూ. 5లక్షలు తక్కువగా ఉన్నాయని తెలపడంతో ఎస్‌బీఐ మేనేజర్‌తో ఏపీఓ వసంతరావు మాట్లాడి లోన్ ఇప్పించేందుకు సహకరిస్తారన్నారని తెలిపారు. అంతకుముందు జంగాలపల్లిలో నెలకొల్పిన శానిటరీ నాప్కిన్స్ యూనిట్‌ను జీఎం పరిశీలించారు. అక్కడి సరుకును తనిఖీ చేయగా 3వేల నాప్కిన్‌లు సిద్ధంగా ఉండడంతో పాటు మరో 7 వేల తయారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డీఎం జీసీసీ ప్రతాప్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, సౌజన్య, సిరివెన్నల పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



ధర్మవరంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ



చెరుకూరులో తనిఖీ చేస్తున్న ఏఓ

వాజేడు: ఫర్టిలైజర్ షాపుల యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏఓ గుంటుక నర్సింహారావు హెచ్చరించారు. మండల పరిధిలోని ధర్మవరం, చెరుకూరు గ్రామాల్లో గల ఫర్టిలైజర్ దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. విత్తనాలు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, ప్రతీ రైతుకు బిల్లు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ కే విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ నెల 5వ తేదీన ఫామ్ డి ని పంపించాలని సూచించారు.

ఏటూరునాగారం : వానాకాలం పంటసాగుకు రైతులు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు నకిలీ విత్తనాలకు తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని ఏఓ వేణుగోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని విత్తన, ఫర్టిలైజర్ షాపులను ఏఈఓలతో కలసి మంగళవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లు, బిల్‌బుక్కులు, మిర్చి విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. అన్ని రకాల మిర్చి విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని సూచించారు. ప్రతీ రైతుకు విధిగా బిల్లు ఇవ్వాలన్నారు. షాపు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఏఈఓలు రాజు, ఈశ్వర్ ఉన్నారు.

చిరు ధాన్యాలపై అవగాహన



మాట్లాడుతున్న సీడీపీఓ రాధిక

పలిమెల : మండలంలోని బూరుగ్గూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం మహాదేవ్‌పూర్ సీడీపీఓ రాధిక.. బాలికలు, బాలింతలు, గర్భిణులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్కమ్మ, ఎంపీపీ బుచ్చక్క, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివాని, టీచర్లు శివమ్మ, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.